ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 08 డిసెంబరు , 2024 | పేజీలు :07

## నిజాంసాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం




**ప్రజాపక్షం/నిజాంసాగర్:** వందేళ్ళ చరిత్ర కలిగిన నిజాంసాగర్ ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా మంత్రి జూపల్లి నిజాంసాగర్‌ను సందర్శించారు. నిజాంసాగర్ ప్రాచీన కట్టడమైన గోల్‌బంగ్లా, గుల్‌గస్తబంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్‌పూల్ తదితర కట్టడాలను ఎమ్మెల్యేతో కలిసి ఆయన పరిశీలించారు. పర్యాటక అభివృద్ధకి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జలాశయంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సస్థకు రెవెన్యూశాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం ఆయన నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, నీటిపారుదలశాఖ అధికారులు, పర్యాటక అధికారులు, ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# దొంగ మల్లన్న జాతరకు వేళాయె.!





**● జాతరకు ముస్తాబైన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ● దొంగలు నిర్మించిన “దొంగ మల్లన్న” ఆలయం ● పిలిస్తే పలికే దేవుడిగా గుర్తింపు! ● 7 వారాలపాటు జరగనున్న జాతరజాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి ● ఈ ఓ ఎం విక్రమ్**



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** పరమేశ్వరుడిని వివిధ పేర్లతో కొలిచే ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్ని ఉన్నా ఇక్కడ మాత్రం స్వామిని దొంగ మల్లన్న స్వామిగా పిలుస్తారు. భోగ మల్లన్న పేరు విన్నం. పేదల పెన్నిధి కొమురవెల్లి మల్లన్నను కొలిచాం . శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నాం.. కాని దొంగ మల్లన్న పేరు ఎప్పు డైనా విన్నారా? దొంగకు గుడికి సంబంధం ఏంటి... పూజ లేంటి అనుకుంటున్నారా..? జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండ లంలోని మల్లన్న పేట గ్రామంలో కాకతీయుల కాలంలో రాత్రి కి రాత్రే నిర్మించబడిన దేవస్థానం అది. మొక్కులు చెల్లిస్తే కోరిన కోరికలు నెరవే రుస్తాడని భక్తులకు అపారమైన నమ్మకం. ప్రతి ఏటా డిసెంబర్ నెల వచ్చిందంటే ఊరు మొత్తం పండగ వాతావరణం నెలకొంటుంది. ఎందుకంటే తెలుగు రాష్ట్రా ల్లో ప్రసిద్ధిగాంచిన దొంగ మల్లన్న స్వామి ఆలయం ఇక్కడనే కొలువై ఉంది. దే వుడి ఆలయానికి దొంగ మల్లన్న అనే పేరు పెట్టడం ఏంటి అని ఆశ్చర్యపోకండి. దాని వెనుక కథ ఉంది. ఆ కథకు ఓ చరిత్ర ఉంది.దొంగ మల్లన్న జాతరకు కావలసిన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో గొల్లపల్లి మండలంలో ఉన్న గ్రామం మల్లన్న పేట. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల వచ్చిందంటే చాలు మల్లన్న పేటలో ప్రతిరోజు పండుగే. ఎంతో ప్రసిద్ధి చెందిన దొంగ మల్లన్న స్వామి ఆలయం ఉన్నది ఇక్కడే. కోరిన కోర్కెలు తీర్చే మల్లన్నను దొంగ మల్లన్న స్వామిగా భక్తులు ఆరాధిస్తారు. ప్రతి ఏటా మార్గశిర మాస శుద్ధ పంచమి తర్వాత వచ్చే షష్టి మొదలుకొని ఏడు వారాలపాటు బోనాల జాతర జరుగుతుంది. మార్గశిర మాస శుద్ధ పంచమి తర్వాత వచ్చే ప్రతి ఆదివారం, బుధవారాల్లో భక్తులు వేకువ జామున లేచి ఆలయం వద్దకు చేరుకుంటారు. ఈ కాలంలో వచ్చిన పంటలతో స్వామివారికి కొత్త కుండలో బోనం తయారుచేసి.. డప్పు చప్పులతో స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తాము వండిన బోనాన్ని స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు. స్వామివారికి దండి వారం ఎంతో ప్రీతి పాత్రం కావడంతో ఆరోజున ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. గొల్ల కురుమల డోలు వాయిద్యాలు, శివశక్తుల పూనకాలతో 7 వారాలు ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల నుంచి భక్తులు జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. గ్రామంలో జరిగే జాతరతో మల్లన్న పేట ఊరంతా సందడిగా మారుతుంది.

**మల్లన్నకు పట్నాలు ఎంతో ప్రీతిపాత్రం**

శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులు పసుపు బండారుతో గుడి వద్ద పట్నాలు వేసి ముక్కులు చెల్లించుకుంటారు. ఈనెల 6 న శుక్రవారం రోజున స్వామివారి శోభయాత్ర, రాత్రి స్వామివారి కళ్యాణ మహోత్సవం, 7 న శనివారం దండి వారం,9 సోమవారం రోజున నాగవెల్లి, పెద్దపట్నం, అగ్నిగుండాలు ప్రతి ప్రతి ఆది, బుధ వారాల్లో జాతర నిర్వహిస్తారు. చివరి రోజు డిసెంబర్ 30 న సోమవారం రోజున మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, చండీ హవనము, పూర్ణహుతితో దొంగ మల్లన్న జాతర ఉత్సవాలు ముస్తాయి. భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవుడిగా మల్లన్న స్వామిని వారి ఇష్ట దైవంగా భక్తులు పూజిస్తుంటారు. మల్లన్న స్వామిని ఎంతో నిష్టగా ఆరాధిస్తారు.

**దొంగలు కట్టిన గుడి దొంగ మల్లన్న గుడి**

మల్లన్న స్వామి ఆలయాన్ని 11వ శతాబ్దపు చివరి భాగ ంలో పలాస పాలకులు నిర్మించారని ఓ వాదన ఉండ గా.కాకతీయుల కాలంలో నే నిర్మాణం జరిగినట్లు మరో వాద న కూడా ఉంది.15, 16వ శతాబ్దంలో వెలమ దొరల, తంబీ రులు ఈ దేవాలయాన్ని నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయం టున్నారు స్థానికులు. అయితే ఈ స్వామికి దొంగ మల్లన్న అనే పేరు రావడానికి ఓ కథ ప్రచారంలో ఉంది. కొన్నేళ్ల క్రితం పలాస పాలకులకు చెందిన కొన్ని ఆవులు దొంగతనానికి గురయ్యాయి. ఆవులు చోరికి గురైన విషయం రాజుకు తెలియడంతో దొరికిపోతామని భావించిన దొం గలు మల్లికార్జున స్వామి విగ్రహం వద్దకు వెళ్లి తమను కాపాడితే గుడి కట్టి స్తామని మొక్కుకున్నారట. దీంతో కోటలోంచి తెచ్చిన ఆవుల రంగు మారి పో యాడట. తమ కోరిన కోరిక తీర్చిన మల్లికార్జున స్వామి కి రాత్రికి రాత్రే దొం గలు గుడి కట్టించారని అందుకే ఈ ఆలయానికి దొంగ మల్లన్న స్వామి పేరు వచ్చిందని చెబుతుంటారు మల్లన్న పేట గ్రామస్తులు. దొంగ మల్లన్నగా పేరు గాంచిన ఆలయానికి ఏడు వారాల్లో జరిగే జాతర ఉత్సవాల్లో లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి ముక్కులు చెల్లించుకుంటారు. గ్రామంలో జరిగే జాతర ఉత్స వాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశా రు. భక్తులకు ఎలాంటి ఇందులో జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆలయం చుట్టూ చలవ పందిళ్లు, విద్యుత్ లైట్లు నీటి వసతి, సిసి కెమెరాలు ఏర్పా టు, అగ్నిమాపక, వైద్య సిబ్బందిని ఏర్పాటు, జాతరకు వచ్చే వాహనాలకు ఆల యం చుట్టూ నాలుగు వైపుల పార్కింగ్ స్థలాలను చేశామని, ఈసారి జాతరకు లక్షకుపైగా భక్తులు వచ్చి ఉంటారని క్యూలైన్ల సంఖ్య కూడా పెంచామని, వచ్చిన భక్తులు క్యూ లైన్ లో వచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని ఆలయ ఈవో విక్రమ్, కొండూరి శాంతయ్య ఫౌండర్ ట్రస్ట్ తెలిపారు.

## రెండో రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఈ నెల ఆరో తారీకు నుండి ఏర్పడుతున్న రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ ఒకవేళ డిసెంబర్ 9లోపు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష రాష్ట్ర సంఘ సభ్యులను పిలిచి ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరిస్తున్నాము లేదా పే స్కేల్ అమలు చేస్తున్నాము అని వ్యక్తం చేసే వరకు ఈ శాంతియుత నిరాహార దీక్షలు కొనసాగుతాయని ప్రతి జిల్లా తరపున ఆవేదనను వ్యక్తం చేస్తున్నాము,ప్రభుత్వం చర్చలకు పిలిచి అందరికీ న్యాయం చేయాలని కోరారు.అలాగే ఈ శిక్ష శిబిరానికి నిర్మల్ జిల్లా ఉపాధ్యాయ సంఘం జిల్లా యుటీఎఫ్ సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు దాసరి శంకర్,అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా సంఘం మీ శాంతియుత రిలే నిరాహారదీక్ష కు సంపూర్ణ మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.కుబీర్ మండల్ ఎంఈఓ విజయ్ కుమార్ దీక్షా శిబిరానికి వచ్చి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ సంఘీభావం తెలిపారు.నిర్మల్ జిల్లా పిఆర్‌టీయూ అధ్యక్షుడు తోట నరేంద్రబాబు మాట్లాడుతూ శాంతియుత రిలే నిరాహార దీక్షకు ఎల్లవేళలా రాష్ట్ర,జిల్లా పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని దీక్ష శిబిరంలో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## ఏడాదికే 55వేల ఉద్యోగాలిచ్చాం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో నిజామా బాద్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొని, మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అతిపెద్ద రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఇప్పటికే 25లక్షల మంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని చెప్పారు. త్వరలో రెండు లక్షలకు పైగా రుణాలు కలిగిన రైతులకు మాఫీ అవుతుందన్నారు. వరి వేస్తే ఉరి అనుకునే రోజుల నుంచి వరి పంటకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ను అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలెండర్, 200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ద్వారా కుటుంబానికి దాదాపు నెలకు వేయి రూపాయాలు ఆదా అవుతుందన్నారు. రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అంది స్తున్నామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించామన్నారు. నియోజకవర్గానికి 35004500 చొప్పున రాష్ట్రంలో 4లఇల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో కుటుంబ పాలన నడిచిందని, పదేళ్లలో వారి కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని, పేదలకు సంక్షేమం అందించేడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి ఆదేశంతో నియోజకవర్గ ప్రజలకు బాధ్యతతో ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో గంజాయి, రౌడియిజం లేకుండా చేశానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలికలు ఉన్నత చదువే లక్ష్యంగా సాగాలి

### మిషన్ కో ఆర్డినేటర్ శ్రీలత

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలో బాల్య వివాహాలపై ఐసిడిఎస్, డిహెచ్ఈడబ్ల్యూ ఆద్వర్యంలో స్థానిక గంజ్ హైస్కూల్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్‌వైజర్ విజయ మాట్లాడుతూ బాలికల ఉన్నత చదివే ముఖ్యంగా ముందుకు సాగి ఉద్యోగంలో స్థిరపడి గుర్తింపు పొందాలని సూచించారు. మిషన్ కో ఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడిన తర్వాత వివాహం చేసుకునే హక్కు కల్పించిందని, ప్రతి బాలిక ఉన్నత చదువే లక్ష్యంగా సాగాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరిపితే సమాచారం అందిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ, అంగన్‌వాడీ టీచర్లు వనజ, పద్మావతి, యం.పద్మ, విధ్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

### సీనియర్ నాయకులు షేక్ జుబేర్

**ప్రజాపక్షం / బాన్సువాడ** :నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలకు శనివారం బిఆర్ఎస్ నాయకులు జుబేర్ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించేందుకు వెళ్లగా పాఠశాల నిర్వాహకులు అనుమతి లేదనడంతో పాఠశాల గేటు బయట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జుబేర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో సరైన వసతులు కల్పించకపోవడంతో ఇటీవల విద్యార్తులు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వంలో చలనం లేదని, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురుకుల బాటలో భాగంగా పాఠశాలను పరిశీలించడానికి వెళ్తే ఎందుకు ఆందోళన చెందుతున్నారన్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, నర్సింలు గౌడ్, సాయిలు, అఫ్రోజ్, శంకర్, రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అందజేత

**ప్రజాపక్షం / మాక్లూర్ :** మాక్లూర్ మండలంలోని సట్లాపూర్ తండాకు చెందిన భాదావత్ రవీందర్ తన ఫోను పోయిందని మాక్లూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు క్రైమ్ పోర్టల్ ద్వారా ఫోనుని కనుక్కొని ఫిర్యాదు దారుడికి అందజేశారు.

## బాక్సింగ్ క్రీడాకారుడికి బంగారు పతకం




**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఉమ్మడి కరీంనగర్ సీనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు సిఐఎస్ఎఫ్ పారా మిలిటరీ జవాన్ పాదం మహేందర్ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని దుర్గాపూర్ లో జరిగిన సిఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొని గొప్ప క్రీడా ప్రతిభ కనబరచి ఫైనల్ ఛాంపియన్షిప్ లో ఎయిర్ పోర్ట్ సెక్టర్ క్రీడాకారుని 2వ రౌండ్ లోనే ఓడించి జాతీయస్థాయి బంగారు పతకం సాధించాడు. మహేందర్ బాక్సింగ్ క్రీడలో ఇప్పటివరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి బంగారు పతకం సాధించి మొట్టమొదటి క్రీడాకారునిగా నిలిచాడు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఈ పథకం దేశ రక్షణ కోసం తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసిన జవాన్ లకు అంకితం చేస్తున్నానని చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తే గ్రామీణ స్థాయి క్రీడాకారులను జాతీయ క్రీడాకారులుగా తీర్చి దిద్దుతానని అన్నారు. జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించి జిల్లాకి తెలంగాణ రాష్ట్రానికి పేరు తెచ్చిన బాక్సింగ్ క్రీడాకారుడు పాదం మహేందర్ ని సిఐఎస్ఎఫ్ స్పోర్ట్స్ ఆఫీసర్ డిప్యూటీ కమాండెంట్ వికాస్ సింగ్ కోచ్ మైసూర్ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రెటరీ పి. రవీందర్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు గోవిందుల జలపతి, రాజు రాజేందర్, అరుణ్, మహిపాల్, సీనియర్ క్రీడాకారులు సోనీ, జయకృష్ణ, రాజ్ కుమార్, ఎన్ ఐ ఎస్ కోచ్ రవీందర్, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, నాయకులు పాదం రమేష్ లక్ష్మణ్ బాక్సింగ్ క్రీడాకారున్ని అభినందించారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆల్ఫోర్స్ శివవీధి స్కూల్ విద్యార్థులు



**ప్రజాపక్షం/జగిత్యాల :** బయట జరిగే ఎటువంటి అన్యాయాన్ని కూడా నేటి యువత ధైర్యంగా ప్రశ్నించాలని ప్రతి పౌరుడు కూడా యూనిఫామ్ లేని ఒక పోలీసు అధికారి అని జగిత్యాల పట్టణ టౌన్ సిఐ, వేణుగోపాల్ ఓపెన్ హౌస్ లో భాగంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆల్ఫోర్స్ శివ వీధి 3వ 4వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లోని అన్ని రికార్డులను చూపించి వాటి గురించి తెలిపారు రిసెప్షన్ మరియు క్రైమ్ ఎంక్వైరీగ్ చార్జి సీటు, ఎఫ్ఐఆర్, ల్యాండ్ ఆర్డర్ ఏ విధంగా చేయాలి పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రజల కోసం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు, మహిళల యొక్క భద్రత గురించి పోలీస్ డిపార్ట్మెంట్ వారు షిటీం ను ఏవిధంగా నిర్వహిస్తున్నారు, వైర్లెస్ కమ్యూనికేషన్ ఏ విధంగా నడుస్తుంది. సైబర్ క్రైమ్స్ ఈ మధ్య ఎలా మోసం చేస్తున్నారు వాటి గురించి మరియు ఎమర్జెన్సీ నెంబర్లను తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యవసరంగా 100 కు సైబర్ క్రైమ్ షీ టీం లకు 1930 నెంబర్లకు డయల్ చేయాలని వారికి అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఎస్ఐ,కిరణ్ కుమార్,మన్మధ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ



**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఈ మేరకు సీఎం కప్పు పోటీలను పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంబించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న యువతను క్రీడల వైపు మళ్లించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు సీఎం పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఆటల పోటీల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం మాత్రమే కాకుండా యువతలో నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, స్థానిక నాయకులు , వివిధ పాఠశాలల, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులున్నారు.




జగిత్యాల పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,వారి వెంట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు. కమాటల శ్రీనివాస్,సామల శేఖర్ ,ముల్లె శ్రీనివాస్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## పట్టుదలకు ప్రతిరూపం గ్రూప్ 4 ఉద్యోగం



**ప్రజాపక్షం / ఆర్మూర్:** మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం సుదర్శన్, జమున దంపతుల కుమారుడు ఎర్గట్ల సృజన్ మొక్కవోని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తల్లిదండ్రుల ఆకాంక్ష తోడుగా గ్రూప్ 4 ఉద్యోగాన్ని సాధించాడు. దీంతో వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా సన్నద్ధం అవుతానని స్పష్టం చేశారు. గ్రామస్తులందరు అభినందించారు.

## గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల సర్వే



ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలంలోని అన్ని గ్రామా లలో శనివారం నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను గ్రామ కార్యదర్శులు సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమం ఎలా జరు గుతుందో మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్, ఎంపిడివో శ్రీని వాస్ రావు నందిపేట్‌లో తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వహిం చిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ని రోజుల తరువాత సర్వేకు మోక్షం లభించింది. గ్రామ కార్యదర్శులకు వచ్చిన లిస్టు ప్రకారం దరఖాస్తులు సర్వే చేస్తున్నారు. ఖాళీ స్తలం ఉందా, ప్రస్తుత ఇంటి పరిస్థి అన్ని అంశాలపై విచారిస్తున్నారు. అధికారులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జేఎస్ఆర్



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతిరెడ్డి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి( జేఎస్ఆర్ ) శనివారం పరామర్శించారు. శ్రీపతిరెడ్డి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. వీరి వెంట సింగిల్ విండో డైరెక్టర్ కూతరు రవీందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, సంపత్ రెడ్డి, కిట్ట రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి ఆలయానికి గడ్డి కట్టలు విరాళం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన తోట సుజాత రాజన్న దంపతుల కుమారుడు తోట రాకేష్ ట్రాక్టరు లోడు గడ్డి కట్టలను ఆలయానికి విరాళంగా అందజేశారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో గత సంవత్సర కాలం నుంచి గోశాలను నిర్వహిస్తున్నారు. గోశాలలో గోమాతకు గడ్డి కట్టలను అందజేసి గోమాతపై ఉన్న మమకారాన్ని, భక్తిని చాటుకున్నారు. ఈ సంధర్భంగా ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్‌స్వామి , శ్రీ బాష్యం నవీన్ కుమార్‌లు మాట్లాడుతూ గోమాతకు గ్రాసాన్ని అందించిన కుటుంబానికి అమ్మవారి కరుణ కటాక్షాలు ఉంటాయని తెలిపారు. ఈ సంధర్భంగా తోట రాకేష్‌ను వారు ఆశీర్వదించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి గోశాలకు గ్రాసాన్ని అందించాలని కోరారు.

# హోంగార్డు సిబ్బందికి జీతభత్యం పెంపుపై హర్షం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో పనిచేస్తున్న హోంగార్డు సిబ్బందికి డిసెంబర్ 6న హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంగార్డు సేవలను గుర్తించి రోజువారి జీతం,ఇతర అలవెన్స్లు పెంపుపై నిర్మల్ జిల్లా హో ంగార్డ్ సిబ్బంది కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా హోంగార్డు సిబ్బంది మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా విధినిర్వాహణలో శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజల రక్షణ కొరకు క్రమశిక్షణగా తమకు అప్పగించిన విధులు నిర్వర్తిస్తూ బాధ్యతాయుతమైన సేవలను అందిస్తూ దేశంలోనే తెలంగాణ,రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క సేవలను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోం గార్డ్ ఆర్.ఐ రమేష్,హోం గార్డు సిబ్బంది అలీం,సురేందర్,నారాయణ,నరేందర్ తదితర సిబ్బంది పాల్గొనానరు.

# ఎన్టిపిసి కాలుష్యం నుంచి కాపాడాలని పిసిబికి వినతి

**ప్రజాపక్షం/గోదావరిఖని:**రామగుండంలోని ఎన్టిపిసి కాలుష్యం నుంచి తమ కాలనీని కాపాడాలని కోరుతూ నగరపాలక 39వ డివిజన్‌లోని మాతంగి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులతో కలిసి రామగుండంలోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు శనివారం వినతిపత్రం అందజేసినట్లు కార్పొరేటర్ జెట్టి జ్యోతి రమేష్ తెలిపారు. గ్రామానికి అనుకొని తమకాలనీ ఉండటంతో నిత్యం కాలుష్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా నగర మేయర్ బంగి అనిల్‌కుమార్‌ను కూడ కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కొత్త విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు విషయంలో ఈనెల 19న ఎన్టిపిసిలో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారని, పరిశ్రమను అనుకొని ఉన్న ప్రజల పరిస్థితులకు అనుగుణంగా యాజమాన్యం స్పందించేలా చూడాలని పిసిబి అధికారులను కోరినట్లు కమిటీ అధ్యక్షుడు మారుపాక రమేష్, ఆకారపు జానకి,లక్ష్మి ,ప్రదీప్‌లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన



**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండలంలోని పొనకల్, దేవునిగూడెం, కిష్టాపూర్, గ్రామాలలో డిఆర్‌డిఎ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం నిల్వలు తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, టార్ఫిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎం బుచ్చన్న, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:**కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలలో శనివారం పోలీస్ కళాబృందం నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, షి టీం, గంజాయి నివారణ, సిసి కెమెరాల ఆవశ్యకత గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మంత్రాలు, ముడనమ్మకాలు వీడాలని, గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, లేదా డయల్ 100 కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, పోలీసు సిబ్బంది, కళా బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :**సింగరేణి సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులలో హాజరు శాతం తక్కువగా ఉన్న ఉద్యోగులకు ఎస్ఆర్‌పి1,3 గ్రూప్ ఏజెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆదేశాలతో గని అధికారులు గైర్హాజరు ఉద్యోగుల ఇంటి వద్దనే వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ 2024 వార్షిక సంవత్సరంలో 100 కన్న తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు గని మేనేజర్ కార్యాలయంలో ఇటీవల పలు సార్లు కౌన్సెలింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకాని ఉద్యోగులను గుర్తించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. గైర్హాజరు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో సంక్షేమాధికారి ఎస్. సాధన్ వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి కంపెనీ నిబంధనల మేరకు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, ఆ బాధ్యత కుటుంబ సభ్యులు స్వీకరించాలని తద్వారా కంపెనీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధికారులు, గుర్తింపు సంఘం (ఎఐటియుసి) బ్రాంచ్ నాయకులు మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.

# తిర్యానిలో సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/తిర్యాని :**సిఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం గ్రామీణ స్థాయి క్రీడా పోటీలను తిర్యాని ఎంపిడిఓ మల్లేష్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనా రెడ్డితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం, ఆదివారం రెండు రోజులు గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 10, 11, 12, తేదీలలో మండల కేంద్రంలో నిర్వహించే క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడల్లో నైపుణ్యం కలిగిన వారు సంబంధిత పంచాయతీ కార్యదర్శిని లేదా ఎంపిడిఓ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో అలాగే యోగ పోటీలకు క్రీడాకారులు ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. దీనికి ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, పిడిలు లక్ష్మ ణ్, రవి, అథ్లెటిక్స్ కోచ్ విద్యాసాగర్, సీనియర్ క్రీడాకారులు పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# పులుల సంచార ప్రాంతాల పరిశీలన



**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల కాలంలో పులల సంచారం, దాడులు అధికంగా పెరిగింది. పెంపుడు జంతువులతో పాటు మనుషుల పై కూడా పులుల దాడులు జరగడం, పులి దాడుల్లో పలువురు ప్రాణాలో కోల్పోవడంతో పులల సంచార ప్రాంతాలను క్షేత్ర పర్యటనలో భాగంగా (పిసిసిఎఫ్) ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, ఫారెస్ట్ ఫోర్స్ హెడ్ ఆర్. కె. డోబ్రియాల్ పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని కొండపల్లి అటవీ ప్రాంతం, పెంచికలపేట బీట్ పరిధిలో గల బోల్ మెత్తం, గడ్డి క్షేత్రం లలోని టైగర్ మూమెంట్ ఏరియనూ, గుండెపల్లి బేస్ క్యాంప్, పాలరాపు గుట్ట, ప్రసిద్ధ రాబందుల ఆవాసాలు పరిశీలిచారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ ఏలూసింగ్ మేరు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్, కాగజ్ నగర్ డివిజన్ అధికారి వినయ్ కుమార్ సాహు, ఫ్లయింగ్ స్క్వాడ్ వేణుబాబు, పెంచికల్ పేట్ అటవీ క్షేత్ర అధికారి అనిల్ కుమార్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్ఓ రమాదేవి, డిఆర్ఓలు జమీల్ అహ్మద్, అబ్దుల్ ముసావీర్, ఎఫ్ఎస్ఓలు వేణుగోపాల్, అస్మా, జగన్మోహన్ గౌడ్ అటవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

## మండల విద్యాధికారి మధుకర్



**ప్రజాపక్షం/జైనూర్:**ఉపాధ్యాయులుసమయపాలన పాటించాలని జైనూర్ మండల విద్యాధికారి మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని ఉషేగావ్, పట్నాపూర్, గూడామామడ, జండగుడా గ్రామాల్లోని పాఠశాలలను తనిఖీ చేసి పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. అనంత రం ఉపాధ్యాయులను పాఠశాల పరిస్థితులపై వివరాలు అ డిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మధుకర్ మాట్లాడుతూపాఠశాల విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలని అలాగే ప్రతి రోజు మేను ప్రకారం ఆ హారం ఇవ్వాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు హాజరుకావాలని, స మయపాలన పాటించని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# దిలావర్పూర్ కస్తూర్బా పాఠశాలలో బాలశక్తి ప్రోగ్రాం..




**ప్రజాపక్షం/దిలావర్పూర్:**దిలావర్ పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులు ఆరోగ్యం పై దృష్టి సారించాలని మెడికల్ ఆఫీసర్ ప్రియాంక అన్నారు.శనివారం రోజున దిలావర్పూర్ పాఠశాలలో బాలశక్తి ప్రోగ్రాం లో భాగంగా ఆరోగ్యశాఖ,ఆర్.బి.ఎస్ కే టీం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.విద్యార్థులందరికీ రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు తీరలే..

**ప్రజాపక్షం/నేరడిగొండ :**కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పరిపాలన సంబరాలు అని జరుపుకుంటున్న కార్యక్రమాలు వంద రోజుల్లో గ్యారంటీలు ఇచ్చి తీరుతామని చెప్పి సంవత్సరము అయినా ఇంకా అందలేవని శనివారం బిఆర్ఎస్ సోషల్ మీడియా బోథ్ నాయకుడు మజర్,విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి,ఓటు వేస్తే ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీలు పథకాలు గురించి అడుగుతే ప్రశ్నించే వాడిని కేసులతో భయపెట్టి నిలదీస్తే అరెస్టులు చేస్తూ కేసులు మాకు కాసులు మీకు అన్న చందంగా తయారైందని గతంలో ఎన్నడూ ఇటువంటి ప్రభుత్వంలను చూడలే ఇకనైనా ప్రజలకు అవసరమైన ప్రతిపక్షాలు సంధించే ప్రశ్నలకు జవాబులు చెప్పాలని ఇంకా ప్రజల అవసరాలు తీరలేవని అన్నారు.

# ప్రతి ఇంటికి డిజిటల్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రతి ఇంటికి డిజిటల్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మార్చువల్ గా అసౌకర్యాన్ని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ప్రారంభించడం జరుగుతుందని సదానందం,బాలాజీ లు ఒక ప్రకటనలో తెలిపారు.

# మంచినీటి సంపు నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/రామగుండం:**రామగుండం నగరపాలక 20వ డివిజన్ లోని భరత్‌నగర్‌లో చేపడ్తున్న మంచినీటి సంపు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సంపు ద్వారా రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ఎస్టీ కాలనీ, భరత్ నగర్, తబితా ఆశ్రమ ప్రాంతాల వారికి మిషన్ భగీరథ తాగునీటిని అందించవచ్చన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్న సంపు నిర్మాణానికి సహకరించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, ఇన్‌ఛార్జి కమీషనర్ అరుణశ్రీ, నగరపాలక ఇంజినీర్లకు ధన్యవాదాలు తెలిపారు. సంపు నిర్మాణాన్ని నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును కోరారు.

# కోనోకార్పస్ చెట్ల తొలగింపు



**ప్రజాపక్షం/మంచిర్యాల:**మంచిర్యాల పట్టణంలోని డివైడర్ల మధ్యలో పెద్ద ఎత్తున నాటిన కోనోకార్పస్ చెట్లను శనివారం మంచిర్యాల మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మున్సిపాలిటీలోని ప్రధాన రహదారితో పాటు పట్టణంలో ఉన్న కోనోకార్పస్ చెట్లను కట్ చేస్తున్నారు. త్వరలోనే వాటి స్థానంలో వేరే మొక్కలను నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మొక్కలతో శ్వాస సంబంధిత వ్యాదులు వ్యాప్తి చెందుతాయనే ఉద్దేశ్యంతో వీటి తొలగింపుకు పూనుకున్నట్లు తెలుస్తుంది. ఆకర్శనీయంగా కనిపించే ఈ మొక్కల పుప్పొడి ఆరోగ్యానికి హానికరమన్న ప్రచారం సాగుతుండటంతో వాటిని తొలగించే ప్రక్రియ చేపట్టారు.

# ఎమ్మెల్యేను కలిసిన కొత్తపల్లి ఎంపిడివో



ప్రజాపక్షం/కొత్తపల్లి: కొత్తపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జగన్నాథం శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను శనివారం మీ సేవ కార్యక్రమంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కొత్తపెల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లాలో మండలాన్ని ముందు వరుసలో ఉండేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కొత్తపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/కొత్తపల్లి:శ్రీ సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకుని కొత్తపల్లి శివాలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష ఫలపంచామృత అభిషేకం, పుష్పార్చన, హారతి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. కార్యక్రమం అనంతరం స్వామి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మడిగలను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల వ్యాపార మడిగలు గడువు ముగియడంతో మున్సిపల్ అధికారులు శనివారం సీజ్ చేశారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో మున్సిపల్ ఐడీ ఎస్ఎంపీ నిధులతో 26 వ్యాపార మడిగలను నిర్మించారు. ఈ షెట్టర్లు 25సంవత్సరాల కాల పరిమితి 2024 మార్చి నెలలో ముగిసింది. అయినప్పటికీ గత 9నెలలుగా టెండర్లను పిలిచేందుకు దుకాణ సముదాయాలను ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు సమాచారం ఇచ్చారు. వ్యాపారస్తులకు మూడు సార్లు నోటీసులు సైతం ఇచ్చిన షెటర్లు ఖాళీ చేయకపోవడంతో మున్సిపల్ అధికారులు పోలీసుల సహకారంతో మడిగెలకు తాళం వేసి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఫరూఖ్, శేఖర్ గౌడ్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అజ్మతుల్లా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో ఘనంగా రెండో రోజు చండీ హోమం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలలో నిర్వహింపబడుతున్న శ్రీ శతచండీ మహాయాగం రెండో రోజు వైభవంగా రిత్వికుల వేదగోష మధ్య శోభాయమానంగా, దేదీప్యమానం గా సాగింది. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సృష్టికి కారణమైన చండీమాతను పూజించడం పూర్వజన్మ సుకృతమన్నారు. అమ్మవారిని ఆరాధించిన ఈ క్రమంలో శ్రీ శతచండీ యాగంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలను చాలా వైభవోపేతంగా అమ్మవారు కృపాకటాక్షంలో సిద్ధించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి విశేష కార్యక్రమాలను భాగంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అపూర్వ ఘట్టమైన మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని చాలా వేడుకగా దేదీప్యమానం గా నిర్వహించడానికి అన్ని సన్నాహాలను పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ విశ్వంజీ విశ్వగురు విచ్చేయుచున్నారని, అనంతరం వారి అనుగ్రహ భాషణం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు.

# కనుల పండువగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం



ప్రజాపక్షం/కొత్తపల్లి: సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా శనివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ వేడుకలు వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛరణలు మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారలకు ఒడిబియ్యం , చీరె సారెలు, కట్న కానుకలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, కార్పోరేట్ వంగళ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పంటల అవశేషాలు కాల్చడంతో రైతులకు అధిక నష్టాలు

## జగిత్యాల మండల వ్యవసాయ అధికారి బి.వినీల

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : రైతు సోదరులకు వరి కోత తర్వాత అవశేషాలు వల్ల అధిక నష్టాలు జరిగే అవకాశం ఉందని జగిత్యాల మండల వ్యవసాయ అధికారి బి.వినీల తెలియజేశారు. శనివారం రోజున జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామం లోని రైతుల పొలాలను సందర్శించి, క్రింది సూచనలు ఇచ్చారు. పంటల అవశేషాలు కాల్చడం వల్ల గాలి మాలిన్యం ఏర్పడి రైతుల యొక్క శ్వాసక్రియలో ఇబ్బంది కలిగించే అవకాశం ఉంటుందని, రైతులు గత పంటకి అందించినటువంటి నత్రజని భాస్వరం కొటేషన్ అంటే పోషకాలు ఆవిరైపోతాయని, తద్వారా భవిష్యత్తు పంటల కోసం అందుబాటులో ఉండవని, మట్టిలోని పంటకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు చనిపోవడం వల్ల పంటకు హాని కలిగించే కీటకాల సహజ శత్రువుల లోపంతో ఉధృతి గణనీయంగా పెరిగి రైతుకు వాటి నివారణకు అధిక ఖర్చు పెట్టాల్సి వస్తుందని అన్నారు. వరికొయ్యాలను కాల్చడం వల్ల మృత్తికలో నీరు మరియు గాలి నిలువ చేసే సామర్థ్యం తగ్గిపోయి నేల సారవంతం తగ్గిపోతుంది. అందువలన రైతులు వరి కోరి కాల్చకుండా సూపర్ చల్లి భూమిలో కలియ దున్నడం వల్ల భూసారము పెరిగి రైతుకు లాభదాయకంగా ఉంటుందని అందుకోసమే పంటల అవశేషాలు కాల్చడం రైతులకు అధికంగా నష్టాలు జరిగే అవకాశం ఉందని వాటిని గురించి జగిత్యాల అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు రైతులకు వివరించారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, రైతులు బద్దం రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, నారాయణ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని ఎలా పెడతారు




ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : మెను ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం ఎలా అని ఏఐటియుసి రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని అన్నారు. శనివారం నందిలి రైస్‌మిల్లర్ పిట్టర్స్ అసోసియేషన్ ఏఐటియుసి భవన్‌లో జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల 2వ మహాసభను నిర్వహించారు. ముందుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు జెండా ఎగురవేసి అనంతరం ఈ మధ్యకాలంలో మరణించిన బాల మల్లేష్, సీపీఐ నాయకులు పోటు ప్రసాద్, గద్దర్ తదితర క్రామేడ్లకు నివాళులర్పించారు. ఈ మహాసభకు బైరి సాయమ్మ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సమస్యలను పరిష్కరించటానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 వేల పాఠశాలలో 54 వేల పై చిలుకు వంట కార్మికులు 23 సంవత్సరాలుగా వెట్టిచాకిరికి గురవుతున్నారన్నారు. కార్మికుల శ్రమను దోచుకోవటంతో పాటు ఆర్థికంగా అప్పుల పాలు చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడోక ప్రాంతంలో ప్రభుత్వం పంపిన నాణ్యత లేని బియ్యంతో పిల్లలు అనారోగ్యం పాలైతే దానిపై విచారణ జరపకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను తొలగించటానికి పాల్పడుతున్నారన్నారు. అంతేగాకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాదిరిగా కోడిగుడ్లు, గ్యాస్ నాణ్యమైన సన్నరకం బియ్యాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, సుధాకర్, నర్సింగరావు, చక్రపాణి, హన్మాండ్లు, నాగలక్ష్మీ , రూప, గంగామణి, రమ్య, గంగాధర్, సవిత, కవిత, కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యాధికారి డిచ్‌పల్లి కళాశాల ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ శనివారం ఉదయం 9.30 కు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమయపాలనను పర్యవేక్షించారు. అధ్యాపకుల విద్యాబోధనను తరగతి గదులలో స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. 202425 వార్షిక పరీక్షలకు అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి మంచి ఫలితాలను సాధించాలని ఆదేశించారు. ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయటంతో పాటు విద్యను అభ్యసించటంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వారు కూడా ఉత్తీర్ణులయ్యేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనార్టీ, విద్యార్థులు అభ్యసిస్తున్నారని, మంచి విద్యాబోధన జరగాలని ఆదేశించారు. కళాశాలలో గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలలు నిర్వహణ కోసం నిధులు సమకూర్చటం జరుగుతుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తుపదార్థాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కళాశాలకు సమయపాలన పాటించటంతో పాటు ఆలస్యంగా వచ్చిన అధ్యాపకులు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ చంద్రవిఠలతో పాటు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# గంగారపు మహేష్‌కు ఒడితల ప్రణవ్ సత్కారం



ప్రజాపక్షం/ఇల్లందకుంట: యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గంగారపు మహేష్ శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంగారపు మహేష్‌ను ప్రణవ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

# యూత్‌కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శిగా గొడుగు మానస



ప్రజాపక్షం/ఇల్లందకుంట: హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శిగా ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గొడుగు మానస శనివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పాటుపడతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుల అరెస్టు చేయడం సిగ్గుచేటు

ప్రజాపక్షం/నిజాంసాగర్‌: కష్టపడి అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ జెండాలు భుజాల మీద మోసి అధికార పార్టీ టీఆర్ఎస్‌తో ఎన్నో కేసులు పెట్టినా బెదిరిపోకుండా పోరాడిన నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని ఉమ్మడి నిజాంసాగర్ మండల మాజీ జడ్పీటీసీ జయప్రదీప్ అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అరెస్టు నేపథ్యంలో ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# బాల మల్లేష్, పోటు ప్రసాద్‌ల మరణం సిపిఐకి తీరని లోటు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బాల మల్లేష్ పోటు ప్రసాద్ ల సంస్మరణ సభను సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాల మల్లేష్ పోటు ప్రసాద్ ల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శిగా అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఈ మధ్యలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికై పార్టీకి సేవలు చేశారని బాల మల్లేష్ మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికై ప్రసాద్ కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ కుటుంబమేనని వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారని, ఖమ్మం జిల్లా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని పోటు ప్రసాద్ మరణం తీరని లోటు అన్నారు. వీరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. వీరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సిపిఐ పార్టీ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని ప్రజల పక్షంగా ఉండి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో వారి అనుచరులు సహజ వనరులను కొల్లగొడుతున్నారని విమర్శించారు. ఆదాని అంబానీలు నీరవ్ మోడీ బ్యాంకులలో అప్పులు తీసుకొని ఎగ్గొట్టి, విదేశాల్లో దాచుకుంటున్నారని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికే నీరవ్ మోడీని అప్పజెప్పండి అని దిగజారిన పద్ధతిలో మోడీ మాట్లాడుతున్నారని అన్నారు. అక్కడి ప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి తీసుక రాలేక పోతున్నాడని ప్రశ్నించారు. దీని వెనకాల మీ హస్తం ఉంది కాబట్టే ఒత్తిడి తీసుక రాలేకపోతున్నారన్నారు. వెంటనే ఆధాని,అంబానీలు వేల కోట్లు ఎలా సంపాదించారో వీరిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అవినీతి కుంభకోణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి విచారణ చేయాలని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకుందని సంబరాలు చేసుకుంటున్నారని ఈ సంవత్సర కాలంలో ఏమి చేశామని నెమరు వేసుకోవాలని సూచించారు. రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ టెక్నికల్ సమస్యలు ఉన్నాయని కొంత మందికి చేయకపోవడం బాధాకరం అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. గతంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పంటలు పోయిన ఎకరాకి రైతు భరోసా 15000 ఇస్తానన్న హామీ నెరవేర్చకపోవడం బాధాకరమని తక్షణమే రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ పై కొత్త చట్టం తీసుకొస్తామని ఇప్పటివరకు దాని ప్రస్తావనే లేదన్నారు. పేదరికంతో అల్లాడుతున్న ప్రజలకు రేషన్ కార్డులు తక్షణమే జారీ చేయాలని అన్నారు. సిరిసిల్ల పవర్లూమ్ కార్మికులకు శాశ్వత పరిష్కారం దొరకాలంటే విద్యుత్ సమస్య కూడా ఒక భాగమేనని, విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఏ విధంగా ఇచ్చిందో అదే విధంగా చేయాలని గౌంతమ్మ కోరికలు ఏమి కోరడం లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, మీసం లక్ష్మ ణ్, కడారి రాములు, కెవి అనసూయ, మల్లేశం, తిరుపతిరెడ్డి, విజయ్, రంజిత్, లక్ష్మి , తిరుపతి పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

## పద్మనాయక వెలమ సంఘం డిమాండ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :**కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జువ్వాడి వేణుగోపాల్ రావు, చీటి ప్రకాష్‌రావులు మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే రాగద్వేషాలకు అతీతంగా ప్రవర్తించాల్సి పోయి వెలమ కులాన్ని కించపరిచే విధంగా పురుష పదజాలం ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఏ కులాన్నైన గౌరవించాలని కానీ ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే మాటల వెనుక ఎవరో ఒకరు ఉన్నారన్నది వాస్తవమని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం, పిసిసి అధ్యక్షుడు సమాధానం చెప్పాలన్నారు. అధికార, ప్రతిపక్షాల మధ్య విబేదాలు, విమర్శల పరంపరలు ఉంటే పార్టీ పరంగా తేల్చుకోవాలి తప్ప ప్రత్యేకించి కులాన్ని కించపరుస్తూ , అవమానిస్తూ మాట్లాడడం సముచితం కాదన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మాట్లాడిన తీరుపై ప్రతి ఒక్కరు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందించకుంటే దశలవారీగా ఆందోళనలు చేపడతామన్నారు. ఎమ్మెల్యేగా శంకరయ్య చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలు దెబ్బతీశాయని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ప్రెసిడెంట మన్మోహన్‌రావు, మాజీ సెక్రటరీ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు గంధ్ర సంపత్‌రావు, సంయుక్త కార్యదర్శి బోయినపల్లి భూపతిరావు, కోశాధికారి నిమ్మనేని భీంరావు, కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, వాల శంకర్‌రావు, చిట్నేని సంపత్‌రావు, మాధవరావు, రఘురాం తదితరులున్నారు.

# క్షయ వ్యాధి లక్షణాలపై విస్తృతమైన అవగాహన

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** క్షయ వ్యాధి లక్షణాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడినచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టిహబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్‌రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ మరియు సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు మరియు కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**క్షయ నివారణపై సంచార వాహనం ప్రారంభం**

**కరీంనగర్ ప్రతినిధి:**క్షయ నివారణపై ప్రచార వాహనాన్ని అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం కలెక్టరేట్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా టిబి నిర్మూలన అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ క్షయ నివారణ చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిక్షయ్ శిబిర్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రజల్లో క్షయవ్యాధి రావడానికి ఎక్కువగా అవకాశం ఉన్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో ట్రీట్‌మెంట్ ఇవ్వడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రచార వాహనం జిల్లాలో ప్రారంభమైందని, వచ్చే మార్చి 24 వరకు జిల్లాలో పర్యటిస్తుందన్నారు. వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వారు స్వచ్చందంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఈ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరెకటికల సమస్యలు విప్ దృష్టికి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండల కేంద్రానికి చెందిన ఆరెకటిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు.శనివారం వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్‌ను పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను నివేదించుకున్నారు.ఆరెకటికల సమస్యలను ప్రభుత్వం అసెంబ్లీలో జరిగే శీతాకాల సమావేశంలో తమ గళాన్ని వినిపించలాని మిర్యాల్‌కార్ శ్రీనివాస్ కోరారు.తప్పకుండా మీయొక్క సమస్యలను ప్రభుత్వానికి తెలియచేసి పరిష్కార దిశగా మాట్లాడతానని హామి ఆరెకటికలకు సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో మండలంలోని ఆరెకటికలు తదీతరులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డి ఎల్ పి ఓ కే. సతీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు చేపడుతున్న చర్యలు వంటివి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డుల నిర్వాహణను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అలాగే రోజువారి శానిటేషన్ పనులను గురించి గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతిరోజు గ్రామాల్లో చెత్త సేకరణ జరగాలని, వార్డుల వారీగా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వదలాలని చెప్పారు. అలాగే ఆదివారం ఉదయం ప్రారంభించబోయే ఇంటింటికి ఇంటర్నెట్ కార్యక్రమం పనులను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. డి ఎల్ పి ఓ సతీష్ వెంట ఎంపీ ఓ గోవర్ధన్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి, టీ ఫైబర్ సిబ్బంది ఉన్నారు.

# ఆలయ కోడెల అక్రమ తరలింపుపై బిజెపి, బిఆర్ఎస్ నాయకుల ధర్నా



**ప్రజాపక్షం/ వేములవాడ:** రాజన్న ఆలయానికి భక్తుల సమర్పిస్తున్న కోడెలను నిబంధనలకు విరుద్ధంగా వేములవాడ రాజన్న ఆలయ కోడెల తరలింపు చేస్తున్నారని, రాజన్న ఆలయ ఈఓ కార్యాలయం ఎదుట బీజేపీ, బిఆర్ఎస్ నాయకుల వేర్వేరుగా ధర్నా నిర్వహించారు. ఈవోను సస్పెండ్ చేసి, మంత్రి కొండ సురేఖను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోడెల తరలింపు పైవిచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా 49 కోడేలను మంత్రి సురేఖ అనుచరులకు రాజన్న కోడెలు ఇవ్వడం పై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గం నుండి కొండ సురేఖను భర్తరఫ్ చేయాలంటూ డిమాండ్ చేశారు.భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు ఈవో కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లి బైఠాయించారు. వివో వినోద్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అలాగే బి ఆర్ఎస్ నాయకులు ఆలయ ఈవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు అయితే ఆలయ ఇఓ మాత్రం కోడెలను ఎలాంటి సొసైటీ లకి ఇవ్వలేదని అన్నారు. అలాగే కోడెలను నిబంధనల ప్రకారం రైతులకు మాత్రమే ఇస్తున్నామని, కోడెల తరలింపు అనేది తప్పుడు అభియోగం మాత్రమే నాని, కోడెల తరలింపు వ్యవహారంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు.

# కన్నీటిమయం.. విప్లవ ఉద్యమాల ఖిల్లా రాణాపూర్..

ప్రజాపక్షం/పాలకుర్తి:మావోయిస్టు ఉద్యమానికి ఊపిరి అందించిన ఆ గ్రామం ఒక్కసారిగా కన్నీటిమయమైంది. విప్లవ ఉద్యమాల ఖిల్లా నుంచి మరో ఎర్ర నక్షత్రం రాలిపోయింది. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్‌లో మావోయిస్టు కామ్రేడ్ ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు అంత్యక్రియలు శనివారం ఉదయం జరిగాయి. లాల్‌సలాం అంటూ జనం మధుకు వీడ్కోలు పలికారు. అంత్యక్రియల్లో ప్రజా సంఘాలు,పౌరహక్కుల సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. గ్రామంలోని మధు ఇంటి నుంచి ఊరేగింపు చేపట్టారు. ముప్పై ఏళ్ల క్రితం గ్రామాన్ని వదిలిపెట్టి, విప్లవ ఉద్యమం బాట పట్టి, దొరల అరాచకాలు, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన మధుకు రాణాపూర్‌తోపాటు సమీప గ్రామాల ప్రజలు, కుటుంబసభ్యులు, మిత్రులు, బంధువులు, ప్రజా, పౌరహక్కుల సంఘాల నాయకులు



జోహార్ కామ్రేడ్ మధు అమర్ రహే.. అంటూ నివాళులర్పించారు. అమరుడు మధు జోహార్లు అంటూ ప్రజలు చేసిన నినాదాలు గ్రామంలో మారుమోగాయి. చివరిసారిగా మధును చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. 18 ఏళ్ల చిన్న వయస్సులో మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల కోసం అడవిబాట పట్టి సుదీర్ఘ కాలంగా విప్లవోద్యమంలో పనిచేసి అమరుడు కావడం పట్ల అందరిని కంటతడి పెట్టించింది. డప్పు కళాకారుల నృత్యాలు, గాయకుల పాటలతో ఊరేగింపుగా అంతిమయాత్రను చేపట్టారు. కాగా, ఏటూరునాగారంలో ఈనెల 1న జరిగిన ఎన్‌కౌంటర్‌లో రాణాపూర్‌కు చెందిన సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఏటూరునాగారం మహదేవ్‌పూర్ కార్యదర్శి ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు, అలియాస్ కమలాకర్ తోపాటు మరో ఏడుగురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని, మృతదేహం చూసేందుకు అనుమతి ఇవ్వడంలేదంటూ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన మధు భార్య కాలువల ఐలమ్మ(మీనా) కోర్టును ఆశ్రయించడంతో రీపోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఫ్రీజర్‌లో భద్రపరిచేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు మధు మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం అతడి స్వగ్రామంలోని రాణాపూర్‌లో కుటుంబసభ్యులు, బంధువులకు అప్పగించారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా విద్యార్థినికి గౌరవ పురస్కారం



ప్రజాపక్షం/ రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన పొన్నం సాయ కీర్తి గౌడ్ అరుదైన గౌరవం దక్కింది. వివరాలకు వెళితే ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ వ్యవసాయ కాలేజీలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది మురుము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ అందుకుంది. ఆమె సాయి కీర్తి ఎమ్మెల్సీ అగ్రికల్చర్ విభాగంలో ప్రధమ శ్రేణి సాధించి బంగారు పతకం అందుకుంది ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు గురువుల అత్యుత్తమ బోధన వల్లే తన గౌరవం దక్కిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పొన్నం రేణుక ముక్తేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తమ కూతురు విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తమ కూతురు పీజీ చదువులు ప్రాక్టికల్లో క్షేత్రస్థాయిలో కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించడం జరిగిందని దీనికి సహకరించిన అప్పటి సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ లకు కృతజ్ఞతలుతెలియజేశారు. అలాగే కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి కీర్తికి ఈ గౌరవం దక్కడం పట్ల గ్రామస్తులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నిటినీ అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ను రైతుల ఖాతాలో జమ చేపిందని తెలిపారు.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వమని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని బీఆర్ఎస్,బిజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని,ధ్వజమెత్తారు.కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగుతుందని తెలిపారు.రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి జైసింగ్,జెడ్ పిటిసి రాథోడ్ సోనియా సంతోష్,మాజీ సర్పంచ్ బాపయ్య, రఫీ, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రమణ రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ లింగ రెడ్డి,గంగా రెడ్డి,లింగరెడ్డి పా ల్గొన్నారు

# సమస్యలను చాలెంజ్‌గా తీసుకుని ముందుకెళ్లాలి

ప్రజాపక్షం/రామగిరి : ఇంజనీరింగ్ విద్యార్థులు ఇన్నోవేషన్పై ప్రత్యేక దృష్టి సారించి దేశాభివృద్ధికి తోడ్పడాలని సింగరేణి రేస్యూ జిఎం కె శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా మంథని ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న ఆర్థోబోటిక్స్ రోబోటిక్స్ జాతీయ స్థాయి వర్క్ షాప్ శనివారం ముగిసింది. కళాశాల ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం సమాజంలో ఎదురవుతున్న సమస్యలను చాలెంజింగా తీసుకోవాలన్నారు. ప్రతిభావంతులైన ఇంజనీరింగ్ విద్యార్థులు మైనింగ్ ఎదురవుతున్న సనుస్యలను దలిష్కరించే విధంగా రోబోలను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో పైకప్పు కూలుతున్న సమయంలో ఉద్యోగులను రక్షించడం, ఫైర్, మంచి కాపాడడం, విషవా యువుల నుంచి బయటకు తీసుకోని రావడం వరదల సమయంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగకుండా కాపాడుట లాంటి రోబోలను తయారు చేయాలన్నారు. దీని వల్ల విలువైన ప్రాణాలను కాపాడిన వారవుతారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అపార నమ్మకం ఉంచుతున్నానని నేడు ప్రపంచంలో అపారమైన అవకాశలున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రిన్స్ పాల్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్ ను మెకానికల్లో ఉపయోగించుకోని ఎలా అద్భుతాలు సృష్టించవచ్చునో రెండు రోజులు నిర్వహించిన వర్క్ష ద్వారా విద్యార్థులు నేర్చుకున్నారన్నారు. తక్కువ సమయంలో రోబోలను తయారు చేసిన రెండు గ్రూపులకు సర్టిఫికెట్స్) అందజేశారు. విద్యార్థులు తయారు చేసిన నాలుగు రకాల రోబోలను అతిథుల ముందు ప్రదర్శించారు. కార్యక్రమంలో చెన్నైకి చెందిన ఇన్నోవి యన్స్ టెక్నాలజీస్కు చెందిన శిక్షకులు సతీష్ వచినాలా, ఫ్యాకల్టీ అడ్వయిజర్ పి స్వన్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ లోకేష్, శ్రీనాథ్. జై లావణ్య, ఎం సంగీత, ఇతర కళాశాలలకు చెందిన మెకానికల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్‌టిసి ప్రయాణికుల టికెట్ పై 10 శాతం రాయితీ

### డి.ఎం.ప్రతిమా రెడ్డి,

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :ఆర్‌టిసి ఎ.సి బస్సులలో ప్రయాణించే వారికి శుభవార్త.ఈ నెల 6 నుండి 31 వరకు ఎ.సి బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల కొరకు ఆర్టీసీ టికెట్ పై 10 శాతం రాయితీ కలిపిస్తున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు.నిర్మల్ నుండి జె.బి.ఎస్ కు ఇదివరకు 540/ రూ,ఉండగా ఇప్పుడు 500 రూ,లు నిర్మల్ నుండి హైదరాబాద్ కు 520 నిర్మల్ నుండి రాజీవ్ గాంధీ ఏర్ పోర్ట్ కు ఇదివరకు 830/ రూ,లు ఉండగా ఇప్పుడు 750/ రూ లు అయిందని ఈ అవకాశం డిసెంబర్ 31 వరకు ఉంటుందని,ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తను సూచించా రు. సురక్షితం,సుఖవంతం,శుభప్రదం ఆర్‌టిసి బస్సులోనే ప్రయాణించాలని డిపోమేనేజర్ కోరారు.

# దళారులను నమ్మొద్దు.. ఇది ప్రజాపాలన ప్రభుత్వం..

ప్రజాపక్షం/గోదావరిఖని:కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే ప్రజల ప్రభుత్వమని, సంక్షేమ పథకాల అమలు విషయంలో లబ్ధిదారులు దళారులను నమ్మొద్దని, అపుడూ, ఇపుడూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే పేదల సొంతింటి కల నేరవేరుతున్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం ఎన్టీపీసీ జంగాలపల్లిలో నిర్మించిన 634 డబుల్ బెడ్ రూమ్ గృహాల లబ్ధిదారులకు గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమంలో డ్రా పద్ధతిన ప్లాట్లు కేటాయించి ఇండ్లు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే డ్రా తీసి 23 మంది దివ్యాంగ లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ కాలయాపన చేస్తూ పేద ప్రజలను భారాస ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మూడు దఫాలుగా అర్హుల ఎంపిక, డ్రాల పేరిటా లబ్దిదారులతో ఆటలాడుకున్నదని, ఎంతో మంది తమకు ఇల్లు వస్తుందని ఆశ పడి నిరాశకు గురయ్యారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో వేలాది మందికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఇపుడూ తాము పదవిలోకి వచ్చిన ఏడాదిలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తున్నామని, త్వరలో ఇందిరమ్మ ఇళ్లు కూడ మంజూరు చేస్తామని చెప్పారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి తాను అహర్నిషలు కృషి చేస్తున్నానని, తనపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, పెద్దపల్లి ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, రామగుండం తహసీల్దారు జి.కుమారస్వామి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..

ప్రజాపక్షం/ఖానాపూర్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భా గంగా శనివారం ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెప్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులను అందజేసిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్స రం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలను రాష్ట్రం మొత్తం నిర్వహిస్తున్నామని ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు.అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మ హిళలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,వైస్ చైర్మన్ కావలి సంతోష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,మెప్మా పీడి సుభాష్,మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది,మెప్మా సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల జీతం ఇవ్వాలి..

### 7వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన పదివేల వేతనం ఇవ్వాలని అలాగే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏడు రోజుల నుండి నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు భూక్య రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తూ 10000 వేతనం మధ్యన భోజన కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వమే సిలిండరు,కోడిగుడ్లు సరఫరా చేయాలని,వంట కార్మికులను పాఠశాలల్లో ఉపాధ్యాయులు. మనుషుల గతి చూడాలని మధ్యనా భోజన కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని,ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, యూనిఫాం కూడా అందజేయాలని 25 మంది విద్యార్థులకు ఒక వంట కార్మికురాలు నియమించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మొనవ్వ రజిత,భాగ్య చిట్యాల లక్ష్మి ,హంస మానస,ఉమా,ప్రమీల ఆయా మండలాలకు సంబంధించిన మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలలకై కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్** ః ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులతో వార్షిక పరీక్షల నిర్వహణ, ఫలితాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో అత్యున్నత ఫలితాలు సాధించి జిల్లాను ముందు వరుసలో ఉండేలా అధ్యాపకులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల కళాశాలలు 48 ఉన్నాయని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించి క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, వార్షిక పరీక్షలకు ఇంకా 80 రోజులు మాత్రమే ఉన్నాయని, విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో కార్యచరణ రూపొందించుకొని ఆ ప్రకారంగా విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అపోహలు, భయం లేకుండా పరీక్షలకు హాజరయ్యే విధంగా మనోధైర్యాన్ని కలిగించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కళాశాలలో అదనపు తరగతులు నిర్వహించాలని, కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. నషా ముక్త్ భారత్ క్రింద కళాశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అధ్యాపకులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సీతారాం, కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ వర్కర్స్,నాన్ పర్మినెంట్ చేయాలి




**ప్రజాపక్షం/ముధోల్** ః కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ వర్కర్స్,నాన్ పర్మినెంట్,కార్మికులు,ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.కనీస వేతనాలు పెంచాలి.కార్మిక చట్టాలు అమలు చేయాలి.బాసర త్రిబుల్ ఐటీ హౌస్ కీపింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ సిఐటియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీ హౌస్ కీపింగ్ కార్మికులకు జిఓ60 ప్రకారము వేతనాలు 16600 రూపాయలు చెల్లించాలి.2022 విడిఎడబ్బులు వెంటనే విడుదల చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,కార్మికులకు నెలకు 27 రోజులు పని చేస్తున్న కారణం లేకుండా ఒకటి,రెండు రోజుల వేతనం కట్ చేస్తున్నారు.2017 నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క కార్మికుని తీసుకోలేదు,బాసర ట్రిపుల్ ఐటిలో నూతన కార్మికుల అవసరముంది.కార్మికుల సమస్యల పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్లడం జరుగుతుందని తెలియజేస్తున్నాం.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక,పారిశ్రామిక విధానాల వల్ల అన్ని రంగాలలో తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది,1991 నుండి అనుసరిస్తున్న ఈ విధానాల వల్ల ఉద్యోగ భద్రత పోయి హైర్ అండ్ ఫైర్ సిస్టమ్ వచ్చింది.2014 నుండి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాల్లో మార్పు చేశారు.29 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చింది కనీస వేతనానికి గ్యారంటీ లేకుండా చేసింది.8 గం,ల పనిదినానికి బదులు 12 గం పనిదినం ప్రవేశపెట్టింది.యజమానులకు అనుకూలంగా కార్మిక శాఖను ఫెసిలిటేట్ డిపార్టుమెంట్గా గా మార్చింది.పర్మినెంట్ వ్యవస్థను,హక్కులను పూర్తిగా రద్దు చేసింది.కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్,క్యాజువల విధానాలలో టెంపరరీ,డైలి వేజ్,అప్రెంటీస్,పీస్ రేటెడ్,హూమ్ బేస్డ వర్కర్స్ పేరుతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నది.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అప్రెంటీస్లను 30 శాతం పెంచుకోడానికి అవకాశం ఇచ్చారు.ఫిక్స్డటర్మ్ ఎంప్లాయిమెంట్ పేరిట 6,3 నెలల కాలానికి ఒప్పందం చేసిన కమిటీ ట్రైనీ వ్యవస్థను విస్తరించింది.ఆన్ జాబ్ ట్రైనీ,లాంగ్టర్మ్ ట్రైనీ,నీమ్,నెటాప్,సీటా స్కింల పేరిట,శిక్షణ పేరిట ప్రైఫండ్ యిచ్చి యంత్రాల మీద పనిచేయిస్తూ ఉత్పత్తి పెంచుకుంటూ అతి తక్కువ వేతనాలిచ్చి శ్రమ దోపిడీకి అవకాశం కల్పించింది.యజమానులు కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారు.ఈ వెట్టి చాకిరీ విధానాల రద్దు కోసం పోరాడాలి.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఫిరాజి,కార్యదర్శి సాయిలు,విజయ,రుక్మవ్వ,గోదారి భాయ్,గం గన్న, లింగన్న,సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతిగా నిలిచిన రేవంత్ రెడ్డి..



**ప్రజాపక్షం/సారంగాపూర్** ః ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం సారంగాపూర్ మండలం వంజర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన రైతు పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి రైతులు,నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని క్షీరాభీషేకం చేశారు.అనంతరం శ్రీహరి రావు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలోనే అతిపెద్ద వ్యవసాయ రుణ మాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రమూ ఇవ్వలేనన్ని అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.రైతులకు అత్యధిక సన్న బియ్యం బోనస్,1947 నుంచి ఏ రాష్టానికి సాధ్యం కాని అత్యధిక వరి ఉత్పత్తి లక్ష్యం తెలంగాణ రాష్ట్రం కావడం గర్వకారణమని అన్నారు.చెరువుల పునరుద్ధరణ 40 సంవత్సరాల తరువాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేసి కొత్త చెరువులను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు.50 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.సిడెన్షియల్ పాఠశాలల పిల్లల కోసం ఆహార,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మెటిక్ బడ్జెట్ లు 10 సంవత్సరాల తర్వాత పెంచమని,మహిళా స్వయం సహాయక సంఘాలకు పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని,లక్ష మంది మహిళా కోటీశ్వరులను సృష్టించే లక్ష్యం తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని దళిత,గిరిజన బీసీ,మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయి రెసిడెన్షియల్ స్కూల్స్,ఇందిరమ్మ ఇళ్ళ కోసం 400000 ఇళ్ళకు ఆమోదం తెలిపారని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ.10 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్కేర్ అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,వంజర్ గ్రామ సర్పంచ్ గోనె లక్ష్మణ్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజమొహమ్మద్,అడెల్లి దేవస్థానం గంగోని బూరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసింది



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్** ః బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్వర్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యావ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటుపడుతున్న విద్యావ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పలు ఆశ్రమ, గురుకులాలు సందర్శించిన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయం లో టీచర్లు, వార్డెన్లు, స్టాఫ్ నర్స్ పోస్టులను కూడా సరిగ్గా భర్తీ చేయలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వెంటనే ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచలేదని, కానీ ఈ ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందేలా, వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ, గురుకులలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకుముందు వాంకిడి ఆశ్రమ పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ఇటీవలే ఫుడ్ పాయిజన్ తో మృతి చెందిన విద్యార్థిని శైలజ ఫుడ్ పాయిజన్ తో మృతి చెందలేదని గతంలో శైలజకు ఆరోగ్య పరంగా కొన్ని సమస్యలు ఉండటం వల్లే మృతి చెందిందని తోటి విద్యార్థులను తెలుసుకున్న తర్వాత తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల సహాయ అధికారి ఉదయ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ ..

**ప్రజాపక్షం/కుంటాల** ః మండలంలోని కల్లూరు,అందకూర్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శనివారం పరిశీలించారు.మురుగు కాల్వలు,రోడ్లు,వీధుల పరిశుభ్రత,దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలు,కార్యాలయ రికార్డుల నిర్వహణ,డంపింగ్ యార్డు,వినియోగం,కంపోస్ట్ త యారీ,వైకుంఠధామాల నిర్వహణ,తడి,పొడి చెత్త సేకరణ,వంద శాతం పన్నుల వసూళ్లు,పల్లె ప్రకృతి వనాలు,నర్సరీల నిర్వహణ,తదితర అంశాలను పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లింబాద్రి,ఎంపీఓ అబ్దుల్ రహీం,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కోరుకున్న ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ..

**ప్రజాపక్షం/ఖానాపూర్** ః ఖానాపూర్ పట్టణంలోని జెకె ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మైన్స్,మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చూర్మన్ ఈరవత్రి అనిల్,ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల సహకరంతో ఏర్పడి ఏడాది అన్నారు.ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలిచ్చిన ఇచ్చిన అన్నింటిని నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.అలాగే ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు మాట్లాడుతున్న అసత్య ఆరోపణలు వినవద్దని ఈ ఏదాదిపాలనలో ప్రజా పాలన ద్వారా మన ముఖ్య మంత్రి రైతు రుణమాఫీ,మహాలక్ష్మి ,గృహలక్ష్మి ,వంటి పథకాలతో ప్రజలందరికి మదిలో ఉన్నారని ఎవరు ఏమన్నా తమ ప్రభుత్వం ఎప్పుడు ప్రజలందరి మేలు కోరుకుంటుందని అన్నారు.అలాగే రైతుల పండించిన వరి పంటను సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ధాన్యం తూకం వేసిన వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తూ రైతుల ముఖాలలో ఆనందాన్ని చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచడి శ్రీహరిరావు,ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,వైస్ చైర్మన్ కావలి సంతోష్,కౌన్సిలర్ నాయకులు జాన్నారపు శంకర్,పరిమి సురేష్,మండల అధ్యక్షుడు దయానంద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,ఖానాపూర్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ అనుమతికై బిజెపి వినతి

**ప్రజాపక్షం/ఎడపల్లి** ః కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని పేర్కొంటూ బీజేపీ నాయకులు ఆదివారం తీసే బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వాలని వారు బోధన్ ఏసీపీ శ్రీనివాస్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ ఆరు అబద్దాలు 66 మోసాలు చేస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఆదివారం చేపట్టే బైక్ ర్యాలీలో నాయకులు భారీగా పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీదర్, ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్), జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మ ణ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** ః న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు. శనివారం తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో రెండవ రోజు న్యాయపరమైన డిమాండ్ల సాధనకు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని సమగర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి దృపత్కుమార్, పీఆర్టీయు తెలంగాణ జిల్లా అధ్యక్షులు కృపాల్సింగ్, ప్రధాన కార్యదర్శి రవీందర్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాములు, గంగాప్రసాద్, నాయకులు సంఘీభావం తెలుపుతూ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో భూపేందర్, విజయ్, అష్రఫ్అలీ, జలందర్, రాజు, నవీన్, హిమబిందు, రేఖ, విజయ, రజిత, స్వప్న, కవిత పాల్గొన్నారు.